# గ్రామం బీమా యూనిటుగా

# పంటకోత అంచనా ప్రయోగములు

# నిర్వహించేందుకు

# క్షేత్ర  సిబ్బందికి సూచనలు

**అర్థగణాంకశాఖ**

**తెలంగాణ ప్రభుత్వము**

**హైదరాబాదు**

# గ్రామాన్ని బీమా యూనిటుగా పరిగణన లోనికి తీసుకుంటూ

# పంట కోత ప్రయోగాలను నిర్వహించేందుకు క్షేత్ర సిబ్బందికి సూచనలు

తెలంగాణలో ప్రకృతి వైపరీత్యాలు , చీడలు, తెగుళ్ళు సోకడం మొదలగు వాటివల్ల పంట దిగుబడులలో నష్టాలు పొందిన రుణగ్రహీత రైతులకు ప్రయోజనం కల్పించేందుకు **1985-86** నుండి సమగ్ర పంటల బీమా పథకాన్ని విజయవంతంగా అమలు పరచడం జరుగుతున్నది. **2000-01** రబీ పంట కాలం నుండి ఈ పథకం క్రింద రుణాలు పొందని రైతులకు కూడా ప్రయోజనాలు కల్పిస్తూ ఒక కొత్త పథకం అంటే, జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్.ఎ.ఐ.ఎస్.) అమలులోకి వచ్చింది. ఈ పథకాన్ని 2015 సంవత్సరము రబీ పంట కాలములో **సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకము (ఎమ్.ఎస్.ఎ.ఐ.ఎస్.) గా** 5 జిల్లాలలో అనగా నిజామాబాదు, మెదక్, కరీంనగర్, నల్గండ మరియు వరంగలు జిల్లాలలో అమలుపరచనున్నారు.

నేటి వరకు, ఒక్కో మండలాన్నిగాని లేదా భూ భౌగోళిక వరుస మండలాల గ్రూపును గాని బీమా యూనిటుగా ఏర్పాటు చేయడమవుతున్నది. అయితే, రాష్ట్రంలో ఎన్.ఎ.ఐ.ఎస్. ను అమలుపరచేందుకు మండలాన్ని బదులుగా గ్రామాన్ని యూనిటుగా పరిగణనలోకి తీసుకోవలసిందిగా రైతాంగం మరియు ప్రజా ప్రతినిధుల నుండి చాలా వత్తిడి వున్నది. పై పరిస్థితి దృష్ట్యా, ప్రభుత్వం ఎంపిక చేసిన **2** జిల్లాలలో అంటే మహబూబ్ నగర్ మరియు కరీంనగర్ జిల్లాలలో ఒక ప్రధాన పంటను పరిగణనలోనికి తీసుకొని, ఖరీఫ్ **2005** సంవత్సరానికి పైలెటు ప్రాతిపదికన గ్రామాన్ని బీమా యూనిటుగా తీసుకొని, 'జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని ' అమలుపరచారు. ఈ పథకం అమలు కారణంగా పంటకు రక్షణ, రైతుకు భద్రత సమకూరింది. ఈ కారణంగా రెండవసారి, ఖరీఫ్ **2006** సంవత్సరంలో కూడా ఈ పథకాన్ని అవే జిల్లాల్లో ప్రభుత్వం వారు అమలు చేసియున్నారు. అదే విధంగా మూడవ సారి ఖరీఫ్ **2007** సంవత్సరానికి, గతంలో వున్న 2 జిల్లాలతో పాటుగా అదనంగా మెదక్ జిల్లాను కలిపి ఈ పథకాన్ని కొనసాగించారు. ఈ పథకం కారణంగా రైతులలో ఏర్పడిన నిశ్చింత వల్ల మరియు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని తెలంగాణ లోని అన్ని జిల్లాలలో (హైదరాబాద్ మినహా) ఈ పథకాన్ని **2008** నుండి **2014** ఖరీఫ్ పంట కాలములో అమలుపరిచారు.

ఖరీఫ్ 2015 సంవత్సరం లో ఈ క్రింద తెల్పిన జిల్లాలలో చూపిన పంటలతో ఈ పధకం అమలు పర్చారు.

| వరుస సంఖ్య | జిల్లా | ఎంపికైన పంట |
|---|---|---|
| 1 | కరీంనగర్ | వరి |
| 2 | వరంగల్ | వరి |
| 3 | నల్గొండ | వరి |
| 4 | ఖమ్మం | వరి |
| 5 | నిజామాబాద్ | మొక్కజొన్న |
| 6 | మెదక్ | మొక్కజొన్న |
| 7 | రంగారెడ్డి | మొక్కజొన్న |
| 8 | మహబూబ్ నగర్ | మొక్కజొన్న |
| 9 | అదిలాబాద్ | సోయబీన్ |

రబీ పంట కాలములో 2010 నుండి 2013-14 వరకు వరంగల్ జిల్లాలో, వరి పంటను సవరించిన జాతీయ పంటల బీమా పథకాన్ని (గ్రామము భీమా యూనిటుగా) అమలు పరిచారు. 2014-15 రబీ పంట కాలము తెలంగాణలోని అన్ని జిల్లాలలో (హైదరాబాదు మినహా) వరి పంటను గ్రామము భీమా యూనిటుగా సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం క్రింద అమలు పరిచారు. 2015-16 రబీ పంట కాలము తెలంగాణలోని నిజామాబాదు, మెదక్, కరీంనగర్, నల్గండ మరియు వరంగలు జిల్లాలలో వరి పంటను గ్రామము భీమా యూనిటుగా సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం క్రింద అమలు పరచుటకు నిర్ణయించారు.

## బీమా యూనిట్ల ( ఐ.యు.) ఏర్పాటు:

ఎంపికైన పంట క్రింద 100 హెక్టార్లు గాని, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం గల ఒక గ్రామాన్ని ఒక బీమా యూనిటుగా పరిగణించవలెను.

గ్రామములో ఎంపిక చేసిన పంట విస్తీర్ణం 100 హెక్టార్ల కంటె తక్కువగా వున్నట్లయితే, ఆ గ్రామానికి ఆనుకొని వున్న గ్రామము/గ్రామములతో కలిపి ఒక బీమా యూనిటుగా ఏర్పాటు చేయాలి. ఈ విధంగా చేస్తున్నప్పుడు, మండల సరిహద్దు లోపల భూ భౌ గోళిక వరుస క్రమాన్ని పరిగణన లోనికి తీసుకోవాలి. అంటే, ఒక మండలంలోని గ్రామాన్ని మరొక మండలంలోని గ్రామంతో గ్రూపు చేయరాదు.

ఒక మండలం మొత్తంలో, ఎంపిక చేసిన పంట విస్తీర్ణం 100 హెక్టార్లు ఉన్న యెడల మండలాన్ని ఒక బీమా యూనిటుగా పరిగణించవలెను.

ఒక మండలంలో ఎంపిక చేసిన పంట విస్తీర్ణం 100 హెక్టార్ల కంటె తక్కువగా వున్నట్లయితే, వరుసగా వున్న మండలాలను కలిపి ఒక బీమా యూనిటుగా ఏర్పాటు చేయాలి.

## నిర్వహించవలసిన పంట కోత ప్రయోగాల సంఖ్య:

బీమా యూనిటుగా ఒకే ఒక గ్రామం అయితే, 4 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

బీమా యూనిటుగా 2 నుండి 5 గ్రామాలు గ్రూపుగా ఏర్పడినట్లయితే, అప్పుడునూ 4 పంట కోత ప్రయోగాలను నిర్వహించాలి.

బీమా యూనిటుగా ఒక్క మండలములోని 5 కంటే ఎక్కువ గ్రామాలు కలిపి గ్రూపుగా ఏర్పడినట్లయితే, 10 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

ఒక మండలమంతా ఒక్క బీమా యూనిటుగా ఏర్పడినట్లయితే, 10 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

ఒకటి కంటె ఎక్కువ మండలాలు బీమా యూనిటుగా ఏర్పడినట్లయితే, 16 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

## ప్రయిమరీ వర్కర్లు మరియు వారు నిర్వహించవలసిన విధులు:

1) గ్రామస్థాయిలో, ఎంపిక చేసిన పంట విత్తనాలు వేయడాన్ని నిర్ధారించడం.
2) ప్రయోగాలన్నింటి కోసం, సర్వే /సబ్-డివిజన్ నెంబరును మరియు క్షేత్రాన్ని ఎంపిక చేయడం, ప్రయోగానికి కావలసిన ప్లాట్లను గుర్తించడం. రైతుతో సంప్రదించి, అవసరమైన వివరాలన్నింటిని ఫారం-1 లో భర్తీ చేసి వారం లోపల సహాయ గణాంకాధికారి / కాంట్రాక్టు సూపర్ వైజర్ కు అందచేయాలి.
3) ఎంపిక చేసిన పంట యొక్క అన్ని పంటకోత ప్రయోగములు పూర్తి అయిన వెంటనే **ఫారము-2**ను సహాయ గణాంక అధికారి / కాంట్రాక్టు సూపర్ వైజర్ పరిశీలన నిమిత్తం, సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయమునకు సమర్పించాలి.
4) ప్రకృతి వైపరీత్యాలు మినహా, ప్రయోగాత్మక క్షేత్రంలోని పంట ఎలాంటి పరిస్థితులలోను చెదిరి పోకుండా చూడడానికై, పంటకోత పూర్తయ్యేంత వరకు ఎంపిక చేసిన క్షేత్రాలలో నియమితకాలిక సందర్శనలు, సంబంధిత రైతుతో సంప్రదింపులు జరపడం అత్యవసరం.
5) బీమా అనేది సున్నితమైన, కొన్ని న్యాయ పరమైన ఆక్షేపణలతో కూడుకొని వున్నందున, ప్రయిమరీ వర్కరు, ఎంపిక చేసిన క్షేత్రాలపై నిరంతరం నిఘాను ఉంచాలి. మరియు ప్రయోగాత్మక ప్లాటుకు ఉద్దేశ పూర్వకంగా ఎలాంటి నష్టం కలిగించడానికి లేదా అట్టి నష్టాన్ని కలిగించడానికై ఏదేని బలప్రయోగాన్ని వినియోగించడానికి, దిగుబడులపై ప్రభావం కలిగించడానికి ఎట్టి పరిస్థితులలోను ఎవరిని అనుమతించరాదు.
6) గ్రామములో ఎంపిక చేసిన పంట కోత మొదలైనచో, ఎంపిక చేసిన పొలము యొక్క **రైతును నిరంతరం సంప్రదించి ప్లాటులో పంటకోత తేదీని ముందుగా** తెలుసుకోవాలి.

7) సాధారణంగా అన్ని గ్రామాలలో పంటకోత ఒకే సమయంలో ప్రారంభమవుతుంది. కనుక, ఎంపిక చేసిన గ్రామాలన్నింటిలో ఒకటి తరువాత మరొకటిగా ప్రతి పంటకోతను నిర్వహించడం కష్టం. కనుక ప్రయిమరీ వర్కరు పంటకోత సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

8) పంటకోత ప్రయోగాలను నిర్వహించే విషయంలో ప్రతిపాదించిన సూత్రాలలో ఏదేని అతిక్రమణ లేదా ఉల్లంఘనకు ప్రయిమరీ వర్కరుదే భాధ్యత.

9) ఇన్సూరెన్స్ యూనిట్లోని గ్రామ వారిగా పంట విత్తన/నాటిన విస్తీర్ణపు వివరములు సేకరించవలెను.

10) సహాయగణాంకాధికారి అప్పగించిన విధులను నిర్వహించవలెను.

ప్రయిమరీ వర్కర్ల సాంకేతిక పని తీరును మండల స్థాయిలో సహాయ గణాంక అధికారి/కాంట్రాక్ట్ సూపర్ వైజర్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షిస్తారు.

**పంటకోత ప్రయోగాలను (సి.సి.ఇ.లు) నిర్వహించడం:**

సంబంధిత జిల్లాలోని ముఖ్య ప్రణాళిక అధికారి, అన్ని బీమా యూనిట్లోని ప్రతి గ్రామంలో నిర్వహించవలసిన ప్రయోగాల సంఖ్యను మరియు రేండమ్ నంబర్లను కేటాయిస్తారు.

**1వ సందర్భం : ఒక స్వతంత్ర గ్రామం, ఒక బీమా యూనిట్ గా ఏర్పడినప్పుడు.**

ఈ సందర్భంలో, గ్రామంలోని 4 విభిన్న సర్వే నెంబర్లలో 4 పంటకోత ప్రయోగాలను నిర్వహించ వలసి ఉంటుంది.

ఏ ఒక్క సర్వే నెంబరులో పంట లేనట్లయితే సహాయ గణాంకాధికారి / కాంట్రాక్టు సూపర్ వైజర్ కు తెలియపర్చాలి. ఎంపిక చేసిన **పంట, 4 కంటే తక్కువ సర్వే నెంబర్లలో మాత్రమే లభ్యంగా ఉన్నట్లయితే, ఒక సర్వే నెంబరులో సబ్ డివిజను వేరు వేరు నెంబరులో ఒక ప్రయోగం కంటే ఎక్కువ ప్రయోగాలను నిర్వహించడం ద్వారా పంట లభ్యంగా ఉన్న సర్వే సబ్ డివిజనుల నెంబర్లన్నింటిలో ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.**

**2 వ సందర్భం : 2-5 గ్రామాలు కలిపి ఒక బీమా యూనిట్ గా ఏర్పడినప్పుడు.**

**ఎంపిక చేసిన గ్రామములో ప్రయోగములు చేయవలెను. ఒకవేళ ఎంపిక చేసిన గ్రామములో ప్రయోగపు పంట లేనిచో సహాయ గణాంకాధికారి గారి సహాయంతో అదే బీమా యూనిటులోని మరి యొక్క గ్రామమును ఎంపిక చేసి ప్రయోగము చేయవలెను.**

ఈ సందర్భంలో సహాయ గణాంకాధికారి / కాంట్రాక్టు సూపర్ వైజర్ కూడా, ఎంపిక చేసిన పంట అధికంగా విత్తబడిఉన్న ఏదేని రెండు గ్రామము లలోని రెండేసి విభిన్న సర్వే /సబ్ డివిజను నెంబర్లలో కనీసం 2 ప్రయోగాలకు తక్కువ కాకుండా, దామాషా ప్రాతిపదిక పై ప్రయోగాలను పంపిణీ చేసి, ఆ యూనిట్ లోని గ్రామాలలో మొత్తం 4 పంట కోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

**3 వ సందర్భం : 5 గ్రామాల కంటే ఎక్కువ గ్రామాలు కలిపి ఒక బీమా యూనిట్ గా ఏర్పడినప్పుడు.**

ఈ సందర్భంలో పంట లభ్యంగా ఉన్న గ్రామాలలోని రెండేసి విభిన్న సర్వే /సబ్ డివిజను నెంబర్ల లో కనీసం 2 ప్రయోగాలకు, తక్కువ కాకుండా, పంట పండించిన విస్తీర్ణం ఆధారంగా, దామాషా ప్రాతిపదిక పై ప్రయోగాలను పంపిణీ చేసి, ఆ యూనిట్ లోని గ్రామాలలో మొత్తం 10 పంట కోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

**4 వ సందర్భం : మొత్తం మండలం ఒక బీమా యూనిట్ గా ఏర్పడినప్పుడు.**

ఈ సందర్భంలో కూడా పంట లభ్యంగా ఉన్న ప్రతి గ్రామంలోని రెండు విభిన్న సర్వే /సబ్ డివిజను నెంబర్ల లో కనీసం 2 ప్రయోగాలకు, తక్కువ కాకుండా, పంట పండించిన విస్తీర్ణం ఆధారంగా, దామాషా ప్రాతిపదిక పై ప్రయోగాలను పంపిణీ చేసి, ఆ యూనిట్ లోని గ్రామాలలో మొత్తం 10 పంట కోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

**5 వ సందర్భం : కొన్ని మండలాల సమూహం ఒక బీమా యూనిట్ గా ఏర్పడినప్పుడు.**

ఈ సందర్భంలో, సాధారణ పంట అంచనా సర్వేలలో జరుగుతున్న విధంగా 16 పంట కోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

### ప్లాటు పరిమాణం :

ఎంపిక చేసిన పంటల ప్రయోగాలను దిగువ తెలిపిన విధంగా నిర్ణీత ప్లాటు పరిమాణం లో నిర్వహించవలసి వుంటుంది.

| పంట పేరు | ప్లాటు పరిమాణం | కర్ణము |
|---|---|---|
| వరి, మొక్క జొన్న, సోయాబీన్ | 5 మీ. X 5 మీ. | 7.07 మీ. |

### సమర్పించవలసిన ఫారాలు :

క్షేత్రం గుర్తింపు ఎంపిక పూర్తి అయిన తరువాత, ప్రయిమరీ వర్కరు ఈ క్రింది ఫారాలను భర్తీ చేసి సమర్పించవలసి ఉంటుంది.

ఫారం-I ఎంపిక చేసిన పంట గ్రామములో విత్తనాలు /నాట్లు పూర్తి అయిన నెల లోపుగా ఫారంను తహాశీల్దారు వారి కార్యాలయమునకు సమర్పించవలసి ఉంటుంది.

ఫారం–II యూనిట్లోని ఎంపిక చేసిన ప్రయోగాలన్నింటిలో పంటకోత తరువాత దిగుబడి వివరములు ఫారములో నింపి, వెంటనే తహాశీల్దారు వారి కార్యాలయమునకు సమర్పించవలసి ఉంటుంది.

### విధానం :

కొత్త ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ గణాంకాల పరిశోధన సంస్థ (ఐ.ఎ.ఎస్.అర్.ఐ.) సూచించిన విధానాన్ని, సాధారణ పంట అంచనా సర్వేల నిమిత్తం అనుసరించడమవుతున్నది. దీనిసే ఈ ప్రాజెక్టు కోసం అవలంభించడమవుతున్నది.

మౌలికంగా, ఈ విధానంలో 4 చర్యలు ఉంటాయి.

1) సర్వే /సబ్ డివిజను నెంబరు ఎంపిక
2) సర్వే /సబ్ డివిజను నెంబరు లోపల <u>క్షేత్రం ఎంపిక</u>
3) సర్వే /సబ్ డివిజను నెంబరు లోపల ఎంపికయిన క్షేత్రంలో <u>ప్లాటు ఎంపిక</u>
4) పంటకోత పనులు నిర్వహించడం

## సర్వే నెంబరు ఎంపిక :

ప్రతి ప్రయోగాన్ని నిర్వహించడం కోసం, నాలుగు అంకెలు గల రాండమ్ నెంబరును కేటాయించడమవుతుంది. గ్రామంలోని అత్యధిక సర్వే నెంబరును బట్టి, సర్వే నెంబరును ఈ క్రింది విధంగా ఎంపిక చేయవలసి ఉంటుంది.

కేటాయించిన రాండమ్ నెంబరు అత్యధిక సర్వే నెంబరు కంటే తక్కువ ఉన్నట్లయితే లేదా సమానంగా ఉన్నట్లయితే, రాండమ్ నెంబరుకు తత్సమానమైన సర్వే నెంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది.

కేటాయించిన రాండమ్ నెంబరు అత్యధిక సర్వే నెంబరు కంటే ఎక్కువ ఉన్నట్లయితే, అత్యధిక సర్వే నెంబరుతో రాండమ్ నెంబరును భాగించగా వచ్చిన శేషానికి, తత్సమానమైన సర్వే నెంబరును ఎంపిక చేయాలి. **<u>శేషం సున్న (0) వచ్చినట్లయితే, అత్యధిక సర్వే నెంబరును ఎంపిక చేయాలి</u>.**

ఎంపిక చేసిన సర్వే నెంబరులో పంటలేనట్లయితే, ప్రయోగాత్మక పంటను పండిస్తున్న తరువాత సర్వే నెంబరును ఎంపిక చేయాలి. ఈ ప్రక్రియలో కూడా, ప్రయోగాత్మక పంట పొలం లభ్యంకాకుండా అత్యధిక సర్వే నెంబరు వచ్చినట్లయితే, సర్వే నెంబరు 1 తో కొనసాగిస్తూ, ఎంపికైన పంటవున్న సర్వే నెంబరును మీరు పొందేంతవరకు ముందుకుసాగాలి.

రెండు లేదా అంతకు మించిన రాండమ్ నెంబర్లు **<u>ఒకే సర్వే నెంబరు ఎంపికకు</u>** దారి తీసినట్లయితే, ఆ విధంగా పొందిన మొదటి సర్వే నెంబరును మొదటి ప్రయోగం నిమిత్తం ఎంపిక చేయాలి. ఆ తర్వాతి సర్వే నెంబరును తరువాతి ప్రయోగాలకు ఎంపిక చేయాలి.

**ఉదాహరణ :**

అత్యధిక సర్వే నెంబరు 220

| | ప్రయోగం 1 | ప్రయోగం 2 | ప్రయోగం 3 | ప్రయోగం 4 |
|---|---|---|---|---|
| కేటాయించిన రాండమ్ నెంబరు | 0440 | 0203 | 0880 | 4836 |

**ప్రయోగం 1**

220) 440 (2
440
--------
శేషం 0 అత్యధిక సర్వే నెంబరును అనగా 220 ను ఎంపిక చేయండి
--------

**ప్రయోగం 2** అత్యధిక సర్వే నెంబరు (220) కంటే 203 తక్కువ, అందువల్ల 203 సర్వే నెంబరును ఎంపిక చేయడమయినది.

**ప్రయోగం 3**

220) 880 (4
880
--------
శేషం 0 అత్యధిక సర్వే నెంబరును అనగా 220 ను ఎంపిక చేయండి, అయితే మొదటి ప్రయోగం
-------- నిమిత్తం సర్వే నెంబరు 220 ఇదివరకే ఎంపిక చేయడమైనది. అందువల్ల 1వ సర్వే నెంబరును ఎంపిక చేయండి.

సర్వే నెంబరు 1లో పంట లేనట్లయితే, ప్రయోగాత్మక పంటను పండిస్తున్న తర్వాతి సర్వే నెంబరును ఎంపిక చేయండి.

**ప్రయోగం 4**

220) 4836 (21
440
----------
436
220
---------
శేషం 216 అందువల్ల ఎంపిక చేసిన సర్వే నెంబరు 216. సర్వే నెంబరు 216 లో పంట
--------- లేనట్లయితే ప్రయోగాత్మక పంటను పండిస్తున్న తర్వాతి సర్వే నెంబరును ఎంపిక చేయండి.

**సబ్ డివిజను నెంబరు ఎంపిక :**

ఎంపిక చేసిన సర్వే నెంబరును సబ్ డివిజన్లుగా విభజించి ఉన్నట్లయితే, ఒక ప్రయోగం నిమిత్తం ఒకే ఒక సబ్ డివిజను నెంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది.

ఎంపికయిన సర్వే నెంబరు, సంఖ్యా పరంగా దానిలోని సబ్ డివిజన్ల నెంబరు కంటే తక్కువగా లేదా సమానంగా ఉన్నట్లయితే, ప్రయోగాన్ని నిర్వహించడంకోసం ఎంపికయిన సర్వే నెంబరుకు తత్సమానమైన అదే సబ్ డివిజను నెంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది.

ఎంపికయిన సర్వే నెంబరు సబ్ డివిజన్ల నెంబరు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, సర్వే నెంబరును సబ్ డివిజన్ల నెంబరుతో భాగించాలి. శేషానికి తత్సమానమైన సబ్ డివిజను నెంబరును ఎంపిక చేయాలి. **శేషం సున్న (0) వచ్చినట్లయితే, అత్యధిక సబ్ డివిజను నెంబరును** ఎంపిక చేయవలసి ఉంటుంది.

**ఉదాహరణ :**

| | | ప్రయోగం 1 | | ప్రయోగం 2 |
|---|---|---|---|---|
| ఎంపిక చేసిన సర్వే నెంబరులో ని | | 45 | | 6 |
| సబ్ డివిజన్లు | 4- | (45/1, 45/2, (45/3, 45/4) | 8- | (6/1, 6/2A, 6/2B, 6/2C, 6/3, 6/4, 6/5, 6/6) |

**ప్రయోగం 1**

4) 45 (11
44
--------
శేషం 1
--------

అందువల్ల, ఎంపిక చేసిన సబ్-డివిజను నెంబరు 45/1 అవుతుంది. 45/1 లో పంట లేనట్లయితే, ప్రయోగాత్మక పంట పండిస్తున్న తరువాత సబ్-డివిజను నెంబరును ఎంపిక చేయండి.

**ప్రయోగం 2 :**

సబ్-డివిజను నెంబరు అనగా 8 కంటే సర్వేనెంబరు -6 తక్కువగా ఉంది. అందువల్ల 6 వ సబ్-డివిజను నెంబరు అనగా 6/4 ను ఎంపిక చేయండి.

## పొలములో మడిని (క్షేత్రాన్ని) ఎంపిక చేయడం :

ఎంపిక చేసిన సర్వే/సబ్-డివిజను నెంబరులో ప్రయోగ పంట పండిస్తున్నట్టి ఒకటి కంటే ఎక్కువ మడులు వున్నట్లయితే, నైరుతిమూలకు సమీపంలో ఉన్న మడిని ఎంపిక చేయవలసి ఉంటుంది. ఎంపిక చేసిన మడి ప్రయోగాత్మక ప్లాటు వసతిని కల్పించడానికి వీలు కాని సందర్భములో, అపుడు ఎంపిక చేసిన మడిని నిరాకరించి, దానికి కుడివైపున గల మడిని ఎంపిక చేయవలసి ఉంటుంది. అది కూడా (ప్లాటుకు) వసతిని కల్పించలేక పోయినట్లయితే, ప్రయోగాత్మక ప్లాటుకు వసతిని కల్పించు మడి వచ్చేంత వరకు గడియారం తిరుగు వ్యతిరేక దిశలో ముందుకుసాగాలి.

## ప్లాటును ఎంపిక చేయడం/ మార్కింగు చేయడం :

మడిని ఎంపిక చేసిన తరువాత, పొలం పొడవు, వెడల్పులను స్టెప్ లలో (అంగలలో) కొలతలు తీసుకోవలసి వుంటుంది. పొడవు, వెడల్పుల రెండింటి నుండి 7 స్టెప్ లు (5 మీ. X 5 మీ. ప్లాటు

విషయంలో)  తగ్గించాలి. ప్రయోగాత్మక ప్లాటు     నైరుతి మూలను నిర్ణయించడం కోసం మండలానికి కేటాయించిన  రాండమ్  కాలంలను  కన్సల్టింగు చేయడం ద్వారా   7 స్టెప్ లను తగ్గించిన తర్వాత వచ్చిన స్టెప్ ల  నెంబరు కంటే తక్కువగా లేదా సమానంగా ఉన్నటువంటి పొడవుకు  ఒకటి, వెడల్పుకు మరొకటి వంతున ఒక జత రాండమ్ సంఖ్యలను ఎంపిక  చేయండి.

ప్లాటు నైరుతిమూలను ఎంపిక చేసిన తర్వాత, నిర్ధిష్టమైన సైజు గల సమచతురస్రం ప్లాటును ఏర్పాటు చేస్తూ క్రమానుసారంగా 7.07 మీ. కర్ణంను సక్రమంగా తనిఖీ చేయడం ద్వారా 5 X 5 మీ. సైజు గల ప్లాటును మార్కు చేయాలి.




ఎబిసిడి పొలం

ఎబి = సిడి =  80 స్టెప్ లు

బిసి = ఎడి = 45 స్టెప్ లు

పొలం నైరుతి మూల 'ఎ' అయి ఉంది.

ఎఒ =  64 స్టెప్ లు

ఒపి =  23 స్టెప్ లు

ప్లాటు నైరుతి మూల 'పి' అయి ఉంది.

ప్రయోగాత్మక ప్లాటు పి క్యూ ఆర్ ఎస్ అయి ఉంది.

పి అర్     = 7.07 మీ

క్యూ ఎస్ = 7.07 మీ

## ఒక వైపు లో సాళ్ళుగా వేయుట :

సామాన్యంగా కొన్ని జిల్లాలలో ప్రత్తి, ఆముదాలు,  ఒక వైపు సాలుగా పైరు వేస్తారు. ప్రయోగాలలో సాళ్ళు వేసిన వైపున మొత్తం సాళ్ళ సంఖ్యను లెక్కకట్టి, మొత్తం సాళ్ళ నుండి ఆ ప్రయోగ ప్లాటు పరిమాణము 5 X 5 మీటర్లయిన ఎడల 5 మీటర్లలో ఎన్ని సాళ్ళు కలవో, సరాసరి కనుక్కొని   (అనగా 3 చోట్ల 5 మీటర్లలో ఎన్ని సాళ్ళు కలవో సరాసరి  కనుక్కోవాలి.      ) ఆ సాళ్ళ సంఖ్యను మొత్తం సాళ్ళ

సంఖ్యనుండి తీసివేసి 1 టిని కలిపి రేండమ్ పుస్తకములోని సంబంధిత కాలమును చూసి రేండమ్ సాలును నిర్ణయించాలి. రెండవ వైపు 'అంగలు' పద్ధతిని పాటించాలి. అన్ని సాళ్ళలోను పెద్ద సాలును మాత్రమే అంగలతో కొలిచి పొడవుగాను, **సాళ్ళు వేసిన ప్రక్కని వెడల్పుగాను** పరిగణించాలి.

ఒకవేళ సాలు పొడవు కంటే రెండవ ప్రక్క ఎక్కువ పొడవుగా ఉన్ననూ పొడవైన సాలునే పొడవుగా నిర్ధారించాలి. ఆయా ప్లాట్లు వాటి వివిధ పరిమాణాలను బట్టి 'అంగలను' తీసి వేయుట జరగాలి. ప్లాటు నిర్ణయించేటపుడు సాళ్ళ వెంట (పొడవు) 5 మీటర్లు వుండేటట్లు రెండవ వైపున 5 మీటర్లలో, ఎన్ని సరాసరి సాళ్ళు వచ్చినవో అన్ని సాళ్ళు వుండేటట్లు లెక్కించి వెడల్పును టేపు సహాయంతో ప్లాటును క్రింది విధంగా నిర్ణయించాలి. సాళ్ళ పద్ధతిలో కర్ణము పొడవు 7.07 మీటర్లు వుండవలసిన అవసరం లేదు. **రేండం సంఖ్య ఆధారంగా వచ్చిన సాలు ప్లాటులో వుండేటట్లు** చూడాలి.




ABCD = ఎన్నుకొనబడినమడి

EF = రాండమ్ సాలు

PQRS = గుర్తించబడిన ప్లాటు

## ప్లాట్లలో పంటను కోయడం:

### సాధారణ విషయాలుః

పంట పూర్తిగా పరిపక్వత చెంది, ఆయా ప్రాంతంలో మామూలుగా పంట కోత అవలంబించే దశకు వచ్చినపుడు, ప్లాట్లలో పంటను కోయడం జరుగుతుంది. వ్యవసాయదారునితో సంప్రదించి పొలం ఎంపిక చేసిన రోజునే పంటకోత తేదిని ముందుగా నిర్ణయించాలి. అయినప్పటికీ, అనేక

సందర్భాలలో కోత తేదీలో మార్పు వుండవచ్చును. అట్టి సందర్భాలలో, ప్రయిమరీ వర్కరు, దాదాపు కోత తేదీని ముందుగానే నిర్ధారించి, సంబంధిత సూపరువైజరుకు ఆ విషయాన్ని తెలియపరచాలి. ఎట్టి సందర్భంలోను పంట కోతకు హాజరు కాకుండా వుండరాదు. ఫీల్డ్ వర్కరు కూడా, తనకు అనువైన విధంగా తేదీని మార్చడానికి ప్రయత్నించరాదు. పంట పరిపక్వం చెందని లేదా అధికంగా పరిపక్వత చెందిన తరువాత ప్రయోగములు నిర్వహించరాదు. అంతేకాక, ప్రయోగాత్మక ప్లాటులోని పంటను కోత కోసేంతవరకు, ఎంపికయిన పొలంలోని ఎట్టి భాగాన్ని కోత కోయడానికై అనుమతించకుండా ఉండడం ఎంతయినా అవసరం. ప్రయోగాత్మక ప్లాటును ముందుగానే, ప్రత్యేకించి పొలం ఎంపిక సమయంలో, స్పష్టంగా హద్దులు నిర్ణయించి, ప్లాటు విస్తీర్ణం నాలుగు మూలలా పెగ్గులను (కర్రలను) సరిగ్గా అమర్చేలా చూసి, ఆ ప్లాటు చుట్టూరా ఈ పెగ్గులను కలుపుతూ తాడును కట్టవలసి వుంటుంది. ఆ తాడును గట్టిగా లాగి కట్టాలి. దానికి ఇరుప్రక్కలా వున్న మొక్కలను పరీక్షించాలి. వివిధ పంటల విషయంలో కోతల కార్యకలాపాలకు సంబంధించి అనుసరించే కార్యవిధానాన్ని ఈ దిగువ క్లుప్తంగా తెలియపరచడమనది.

## <u>పంట దిగుబడి ప్రయోగములపై సూచనలుః</u>

### <u>వరి:</u>

వరి పంట ప్లాటు గుర్తించేటప్పుడు, ప్లాటు మడి లోపలనే ఇముడ్చు కొనదగినట్లే వుండాలి. ఈ విషయంలో తగు జాగ్రత్త తీసుకొన్నట్లయితే కొన్ని వరి మొక్కలను వదిలి వేయడం గాని, లేదా దిగుబడికి ఎలాంటి నష్టం కలగకుండా వుంటుంది. ఎంపిక చేసిన మడిలో ప్లాటు కొరకు గుర్తించిన నిర్ధిష్టరేఖ వెలుపల దుబ్బులో సగం కంటే ఎక్కువ మొక్కలు వున్నట్లయితే, వాటిని వదిలిపెట్టి, లోపల వున్న మొక్కలను మాత్రమే కోత కోయవలెను. లేనియెడల దుబ్బులోని సగం కంటే ఎక్కువ మొక్కలు నిర్ధిష్టరేఖ లోపల వున్నట్లయితే, వాటిని కూడా కలుపుకొని కోత కోసి దిగుబడిని లెక్కించవలెను. ప్లాటులోపల వున్న ఏ ఒక్క వరి మొక్కను గాని, కంకిని కాని వదలకుండా కోత అగున్నట్లు జాగ్రత్త వహించవలెను. కోత అయిన పంటను నూర్చుటకు అనుకూలముగా వున్న సమతల ప్రదేశమునకు తీసుకొని వెళ్ళి, నేల మీద వెడల్పాటి గుడ్డనుగాని, గోనె సంచినిగాని, లేక చాపనుగాని పరచి, కొన్ని గంటలు ఆరబెట్టవలెను. తర్వాత వరి గింజలను జాగ్రత్తగా రాలకొట్టవలెను. కోత అయిన వరి మొక్కలను మడి నుండి నూర్చుటకు అనుకూలముగా వున్న ప్రదేశానికి తీసుకొని వెళ్ళేటప్పుడు, కోత అయిన ఏ ఒక్క మొక్కకూడా నష్టపోకుండా జాగ్రత్త వహించవలెను. పచ్చి ధాన్యంను ఆఖరి గ్రాము వరకు తూకం వేసి, వచ్చిన దిగుబడిని ఫారం-II లో నింపి తాహాశీల్దారు వారి కార్యాలయమునకు పంపవలయును.

### పంటకోత ప్రయోగాల పర్యవేక్షణ :

వ్యవసాయశాఖ, అర్థ గణాంక శాఖలకు చెందిన అధికార్లందరికి, కోతదశలో పర్యవేక్షణ కోసం కొన్ని ప్రయోగాలను కేటాయించడమవుతుంది. పర్యవేక్షించే అధికారి, ఈ క్రింది అంశాలు నెరవేరేటట్లు చూడవలసి వుంటుంది.

(1) తాను, ఏ గ్రామాలలో ప్రయోగాల నిర్వహణను పర్యవేక్షించాలో, ఆ గ్రామాల జాబితాను తీసుకోవడం.

(2) ప్రయిమరీ వర్కర్ల కోసం ఏర్పాటు చేసిన పునశ్చరణ శిక్షణ శిబిరాలకు హాజరు కావడం.

(3) సంబంధిత ప్రయిమరీ ఏజెన్సీ నుండి ప్రయోగాలను నిర్వహించేందుకు ఎంపిక చేసిన ప్లాట్లలో పంటకోత తేదీని తెలుసుకోవడం.

(4) పంటకోత తేదీన గ్రామాన్ని, కోత ప్రారంభమవడానికి ముందుగానే సందర్శించాలి.

(5) ఈ క్రింది విషయాలను తనిఖీ చేయడం:

(ఎ) పంటకోత కోసే ప్లాటు సర్వే నెంబరు ప్రదేశం గుర్తింపు.

(బి) సర్వే/సబ్ డివిజను నెంబరు, పొలం ఎంపిక యదార్థత.

(సి) ప్లాటు కొలతలు అంటే ప్లాటు యొక్క పొడవు, వెడల్పు, కర్ణం.

(డి) తాడును ఉపయోగించడం ద్వారా సరిహద్దు మొక్కలను జాగ్రత్తగా వేరుచేయడం

(ఇ) పంట ఫలసాయాన్ని సక్రమంగా బరువు తూచుట

(6) పంటకోత దశలో తనకు కేటాయించిన ప్రయోగాల సంఖ్యను పర్యవేక్షించి, ఫారము - II లో దిగుబడిని ధ్రువీకరించడం.

(7) ప్లాటు దిగుబడిని గ్రామ సాధారణ దిగుబడితో పోల్చి, వ్యత్యాసములకు గల కారణాలు ఫారము - II లో పొందుపరచడం.

.

* * * * *